సంక్షేమ పథకాలతో ప్రయోజనం



అద్దంకిలో మాట్లాడుతున్న కృష్ణచైతన్య


మేదరమెట్లలో డిజిటల్ బోర్డు ఆవిష్కరిస్తున్న అధికారులు

యద్దనపూడి: ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో లబ్ధిదారుల కుటుంబాలకు ఎనలేని మేలు చేకూరుతుందని ఎంపీడీఓ కృష్ణకుమారి అన్నారు. బుధవారం తనుబొద్దివారిపాలెం సచివాలయం పరిధిలో ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. లబ్ధిదారులకు అందజేసిన సంక్షేమ పథకాలతో కూడిన బోర్డును అధికారులు, ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు ఆవిష్కరించారు. మండల ప్రత్యేకాధికారి మోహన్‌రావు, ఈఓఆర్డీ శ్రీనివాసరావు, పంచాయతీ సర్పంచ్ వీరారెడ్డి,మాజీ ఎంపీపీ ముప్పవల రాంబాబు, మున్నంగి బసివిరెడ్డి, గనిపిశెట్టి వెంకట్రావు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, గృహసారథులు పాల్గొన్నారు.

స్వర్ణ (కారంచేడు): రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు ఉచితంగా అందించే సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేర్పించడమే బాధ్యతగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎంపీడీఓ పి. లక్ష్మీనారాయణ అన్నారు. బుధవారం మండలంలోని స్వర్ణ-1 గ్రామ సచివాలయ ప్రాంగణంలో గ్రామ సర్పంచ్ మోటాని మధుసూదనరావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన మా నమ్మకం నువ్వే జగనన్న అనే కార్యక్రమంలో మాట్లాడారు. నోడల్ ఆఫీసర్ ఆర్. రమేష్‌బాబు, ఏపీఓ ప్రదీప్, ఏపీఎం మధుసూదనరావు, కార్యదర్శి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మేదరమెట్ల: చెప్పింది చేసే ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఒక్కడే అని ఆయన్ను మళ్లీ గెలిపించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఎంపీపీ సాదినేని ప్రసన్నకుమారి అన్నారు. మేదరమెట్ల సచివాలయం-3 పరిధిలో బుధవారం వ్యవసాయ మార్కెట్ యార్డులో పార్టీ జెండా, డీబీటీ, నాన్ డీబీటీ డిజిటల్ బోర్డు ఆవిష్కరించారు. సర్పంచ్ బొనిగల ఎలిశమ్మ, ఎంపీడీవో సురేష్‌బాబు, తహసీల్దార్ సుశీల, ఈవోపీఆర్‌డీ ఓబులేసు,ఈవో శ్రీనివాసరావు, పార్టీ మండల అధ్యక్షుడు రావి శ్రీధర్, వైస్ ఎంపీపీ జి.నరేష్‌కుమార్ పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధి జగన్‌తోనే సాధ్యం

అద్దంకి రూరల్: సంక్షేమ పథకాలు, అభివృద్ధి సాధించాలంటే మళ్లీ జగనన్ననే సీఎంగా చేసుకోవాలని రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్, అద్దంకి నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య అన్నారు. బుధవారం అద్దంకిలోని గుంజివారిపాలెం సచివాలయ పరిధిలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. పార్టీ జెండాను ఆవిష్కరించారు. ప్రతి ఒక్కరూ రాబోయో ఎన్నికల్లో జగనన్నకు అండగా ఉండాలన్నారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు కాకాని రాధాకృష్ణమూర్తి, మున్సిపల్ చైర్మన్ ఎల్. ఎస్తేరమ్మ, వైస్‌చైర్మన్ పద్మేష్, అనంతలక్ష్మీ, స్థానిక నాయకులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

చీరాల: చీరాల రూరల్ మండలం ఈపూరుపాలెం -4 బోయినవారిపాలెం సచివాలయం పరిధిలో కార్యక్రమాన్ని నిర్వహించారు. డిస్‌ప్లే బోర్డులను ఆవిష్కరించారు. ఎంపీడీఓ నేతాజీ, అర్బన్ ఫైనాన్స్ డైరెక్టర్ గవిని శ్రీనివాసరావు, ఆసాది అంకాలరెడ్డి, బుర్ల సాంబశివరావు, కావూరి రమణారెడ్డి, బోయిన కేశవులు, నల్లబోతుల రాజ్‌కుమార్, బిట్రా శ్రీనివాసరావు, పర్వతనేని శ్రీనివాసరావు, ఎ.నారాయణ, గుంటూరు వెంకటసుబ్బారావు, గుర్రం బుజ్జి, బుర్ల మురళి పాల్గొన్నారు. అలానే మున్సిపాలిటీలోని క్లస్టర్ 1 పరిధిలో వైకుంఠపురం-1, క్లస్టర్-2లోని పాపరాజుతోట -2 సచివాలయం పరిధిలో నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, కోండ్రు బాబ్జి, గుంటూరు మాధవరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ బొనిగల జైసన్‌బాబు, చీమకుర్తి బాలకృష్ణ, శిఖ సురేష్, కోలా శివ, మున్సిపల్ కౌన్సిలర్లు అప్పల అరుణ, ఈసర్ల సుజాత, గుంటూరు ప్రభాకరరావు, కె.యానాదిరావు, పొత్తూరి సుబ్బయ్య, గోలి జగదీష్, షేక్ కబీర్, కోడూరి నాగజ్యోతి, పార్టీ నాయకులు కోడూరి ప్రసాద్‌రెడ్డి, శిఖాకొల్లి వెంకటేశ్వర్లు, షేక్ సుభాని పాల్గొన్నారు.

చినగంజాం: మండలంలోని కడవకుదురు 2 సచివాలయంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ మున్నం నాగేశ్వరరెడ్డి, ఎంపీడీఓ కె. స్వరూపరాణి, గ్రామ సర్పంచ్ జి. శివకుమారి, ఈఓపీఆర్డీ ఎస్ వేణుగోపాలకృష్ణమూర్తి, కె. శివరామిరెడ్డి, కేవీ సుబ్బారావు చౌదరి, పాదర్తి ప్రకాష్, మారెళ్ళ రామకృష్ణ, రామకృష్ణారెడ్డి, స్వాములు, మూబిది వెంకటేశ్వర్లు, గొల్లమూరి రాఘవరెడ్డి పాల్గొన్నారు.

ఇంకొల్లులో..

హనుమోజిపాలెంలో ఏర్పాటు చేసిన పార్టీ జెండాను ఆవిష్కరించారు. బండారు ప్రభాకరరావు, షేక్ మస్తాన్‌వలి, వైస్ ఎంపీపీ తూమాటి చలమయ్య, షేక్ షంషుద్దీన్, షేక్ ఇమ్రాన్ అలి, సయ్యద్ సుభాని పాల్గొన్నారు.

మార్టూరు: సచివాలయం 4 పరిధిలో బుధవారం వివరాలను డిస్‌ప్లే చేశారు. మండల పార్టీ అధ్యక్షుడు పఠాన్ కాలేషావలి, ఉప సర్పంచ్ కాకోలు రామారావు, రాజానాయక్, బాబు నాయక్, రవి చంద్, అట్లూరి సుకుందరావు, గడ్డం మస్తాన్ వలి, సులేమాన్, ఎంపీటీసీ కరిముల్లా, కొండ మస్తాన్, చిన వెంకటేశ్వర్లు, మైలా నాగేశ్వరరావు పాల్గొన్నారు.

బల్లికురవ: సచివాలయాలవారీగా డిస్‌ప్లే బోర్డులు ఏర్పాటు చేస్తున్నట్లు బాపట్ల జిల్లా రైతు అధ్యక్షుడు, మండల పార్టీ అధ్యక్షుడు చింతల పేరయ్య అన్నారు. బుధవారం కొప్పరపాడు గ్రామ సచివాయలం వద్ద ఆంధ్రప్రదేశ్‌కు జగనే సీఎంగా ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. మండల ఉపాధ్యక్షుడు ఐవీ సుబ్బారెడ్డి, జేసీఎస్ అధ్యక్షుడు టి.నరేష్, గ్రామ సర్పంచ్ బండారు వెంకాయమ్మ, ఈవోఆర్డీ సుమతి, సెక్రటరీ అనిల్ కుమార్ పాల్గొన్నారు.

వేటపాలెం: పార్టీలకు అతీతంగా అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని మరో మారు సీఎంని చేసుకుందామని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బొడ్డు సుబ్బారావు పిలుపునిచ్చారు. బుధవారం రామన్నపేట-2 సచివాలయం పరిధిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సర్పంచ్ కందెటి రమణ, ఉప సర్పంచ్ దంతం వెంకట సుబ్బారావు, పల్లపోలు శ్రీనివాసరావు, పులి వెంకటేశ్వర్లు, లేళ్ల శ్రీధర్, సీతామహాలక్ష్మి, ఖాదర్, ఆవుల అశోక్ దంతం హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.


కడవకుదురులో డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరిస్తున్న నాయకులు, అధికారులు


తనుబొద్దివారిపాలెంలో బోర్డు ఆవిష్కరిస్తున్న అధికారులు


కొప్పరపాడులో డిస్‌ప్లే బోర్డులు ప్రారంభిస్తున్న పేరయ్య


మార్టూరులో కరపత్రాలు పంపిణీ చేస్తున్న పార్టీ నాయకులు


వైకుంఠపురంలో జెండా ఆవిష్కరిస్తున్న మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు


వేటపాలెం: పార్టీ జెండా అవిష్కరిస్తున్న నాయకులు

కళాశాలకు రూ. 1 లక్ష విరాళం


చెక్కు అందజేస్తున్న చైతన్య

అద్దంకి: కట్టారామకోటేశ్వరరావు ప్రభుత్వ డిగ్రీ అండ్ పీజీ కళాశాలకు రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి బాచిన కృష్ణ చైతన్య రూ.1లక్ష విరాళాన్ని బుధవారం అందజేశారు. కళాశాలలో చేస్తున్న అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. చైతన్య మాట్లాడుతూ నాన్నగారు, మాజీ ఎమ్మెల్యే బాచిన చెంచు గరటయ్య.. కట్టారామకోటేశ్వరరావు పేరుతో మంజూరు చేయించిన కళాశాలలో ఉన్నత ప్రమాణాలున్నాయన్నారు. నాక్ అవసరాలకు తాను అందజేసిన విరాళాన్ని వినియోగం చుకోవాలని చెప్పారు. ప్రిన్సిపాల్ వి. మోహనరావు, అధ్యాపకులు చైతన్యను శాలువాతో సత్కరించారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు కాకాని రాధాకృష్ణమూర్తి, పార్టీ మండల కన్వీనర్ గుజ్జుల జగన్‌మోహన్‌రెడ్డి, మునిసిపల్ వైస్ చైర్మన్ దేశు పద్మేశ్, సందిరెడ్డి రమేశ్, ఒకటో వార్డు కౌన్సిలర్ బాలూ స్వామి, 20వ వార్డుకౌన్సిలర్ గుంజి కోటేశ్వరరావు పాల్గొన్నారు.

కౌలు రైతులకు శనగ విత్తనాలు పంపిణీ చేయాలి

జె. పంగులూరు: కౌలు రైతులకు శనగ విత్తనాలు పంపిణీ చేయాలని గ్రామ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు సర్వసభ్య సమావేశంలో డిమాండ్ చేశారు. మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంపీపీ తేళ్ళ నాగమ్మ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది. ఏఓ సుబ్బారెడ్డి మాట్లాడుతూ రైతులకు శనగ విత్తనాలు అందుబాటు ఉన్నాయని, పట్టాదారు పాస్ పుస్తకం, అధార్ కార్డుతో సచివాలయాల వద్దకు వెళితే ఎకరాకు 40 కేజీల చొప్పున శనగ విత్తనాలు పంపిణీ చేస్తారని తెలిపారు. అయితే కౌలు రైతు కార్డుపై శనగ విత్తనాలు పంపిణీ చేయాలని గతంలో బాపట్ల కలెక్టర్ రంజిత్ బాషాకు వినతి సమర్పించామన్నారు. అనంతరం ఏఓ సుబ్బారెడ్డి మాట్లాడుతూ కౌలు రైతులకు కూడా శనగ విత్తనాలు ఇచ్చేందుకు జేడీ వద్ద ఇప్పటికే అర్జీ ఇచ్చామని.. వారికి కూడా పంపిణీ చేస్తామని తెలిపారు. ఆర్‌డబ్ల్యూ ఎస్ ఏఈ మాట్లాడుతూ జలజీవన్ మిషన్ కింద రూ. 2.48 కోట్లు మంజూరయ్యాయని.. ప్రతి ఇంటికీ కుళాయి, మంచినీటి పైపు లైన్లు ఏర్పాటు చేస్తామని తెలిపారు.


మాట్లాడుతున్న తహసీల్దార్ పద్మావతి

తహసీల్దార్ ఐ. పద్మావతి మాట్లాడుతూ ప్రస్తుతం రేణింగవరం సచివాలయ పరిధిలో కశ్యాపురంలో రీ సర్వే జరుగుతున్నట్లు తెలిపారు. 80 శాతం వరకు సుబాబుల తోటలే ఉన్నాయని రీ సర్వేకు రైతులు సహకరించకుంటే వారికి జాయింట్ పాస్ బుక్కు ఇవ్వాల్సి వస్తుందని తెలిపారు. ఎంపీడీఓ రామాంజనేయులు, తహసీల్దార్ ఐ. పద్మావతి, జెడ్పీటీసీ సభ్యులు రాయిణి ప్రమీల, ఉపాధ్యక్షుడు యర్రం, మండల కన్వీనర్ యర్రం శ్రీనివాసరెడ్డి, మండల అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు రాయిణి వెంకటసుబ్బారావు, కో ఆప్షన్ సభ్యులు ఖాశీఖాన్ పాల్గొన్నారు.

పుస్తక పఠనం ముఖ్యం

పర్చూరు (చినగంజాం): పుస్తక పఠనం విద్యార్థులకు ఎంతో ముఖ్యం అని పర్చూరు ఎంఈఓ వెంకట రామయ్య అన్నారు. బుధవారం ఆయన శాఖ గ్రంథాలయాన్ని సందర్శించి పరిశీలించారు. జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా పర్చూరు గ్రంథాలయంలో నిర్వహిస్తున్న పుస్తక పఠన కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. గ్రంథాలయానికి ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన పుస్తకాలను గ్రంథపాలకుడు జి. శ్రీనివాసరావు ఎంఈఓకి చూపించారు.

చినగంజాంలో...

56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా బుధవారం చినగంజాం శాఖ గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన, మాదక ద్రవ్యాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రంథపాలకుడు అళహరి మోహన లక్ష్మీ నరసింహాచార్యులు అధ్వర్యంలో విద్యార్థులకు జన విజ్ఞాన వేదిక మండల శాఖ అధ్యక్షుడు ఎస్ నరసింహారావు, హైస్కూల్ ఉపాధ్యాయులు శ్రీనివాస దీక్షితులు, నాజర్ వలి తదితరులు పాల్గొని అవగాహన కల్పించారు. రామచంద్రన గర్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు తెలుగు పద్యాల పోటీ కార్యక్రమాన్ని నిర్వహించారు.


గ్రంథాలయాన్ని సందర్శించి పుస్తక పఠనాన్ని పరిశీలిస్తున్న ఎంఈఓ వెంకట రామయ్య

సబ్సిడీ ధరపై శనగల కొనుగోలు ప్రారంభం

జె.పంగులూరు: సబ్సిడీ ధరపై శనగల కొనుగోలును పంగులూరు మండల ఎంపీపీ తేళ్ల నాగమ్మ, జెడ్పీటీసీ సభ్యులు రాయిణి ప్రమీల చేతులు మీదగా శనగల విత్తనాలు అమ్మకాని బుధవారం ప్రారంభించారు. మండల వ్యవసాయాధికారి సుబ్బారెడ్డి మాట్లాడుతూ మండలంలోని జేజీ-11, కాగ్ -2 రకం శనగ విత్తనాల సబ్సిడీ ధరపై ఇస్తున్నామని తెలిపారు. జేజీ -11 రకం మండలంలోని 685 క్వింటాలు వచ్చాయని, క్వింటా ధర రూ. 8100 అని, వీటిని 40 శాతం రాయితీపై రైతులకు రూ.4860 కి ఇస్తున్నట్లు తెలిపారు. కాగ్-2 రకం శనగలు మండలానికి వెయ్యి క్వింటాలు వచ్చాయని సుబ్బారెడ్డి తెలిపారు. వీటికి ధర క్వింటా రూ.14050 ఉందని, వీటికి 40 శాతం రాయితీ కింద రూ. 8430 రైతులు చెల్లించాల్సి ఉందని తెలిపారు. యర్రం శ్రీనివాసరెడ్డి, రాయిణి వెంకటసుబ్బారావు, ఏఏఓలు అమృత, రైతులు, తదితరులు పాల్గొన్నారు.


జె.పంగులూరు: శనగలు అమ్మకాలను ప్రారంభిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ

19న జాతీయ కార్యవర్గ సమావేశం

అద్దంకి: ఎంఆర్‌పీఎస్ జాతీయ అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు ఈ నెల 19న హైదరాబాదులో నిర్వహించనున్న జాతీయ కార్యవర్గ సమావేశానికి మాదిగ నాయకులు హాజరు కావాలని నియోజకవర్గ ఇన్‌చార్జి జంద్రాజుపల్లి ఆంజనేయులు పిలుపునిచ్చారు. పట్టణంలోని అంబేద్కర్ భవన్‌లో నిర్వహించిన ఈ సభకు నియోజకవర్గ బాధ్యుడు వరగనేని రమేశ్ మాదిగ అధ్యక్షత వహించారు. విశ్వరూప సభను విసయవంతం చేసిన నాయకులకు అభినందనలు తెలియజేశారు. సమావేశానికి కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా హాజరవుతున్నట్లు తెలిపారు. ఎంఎస్‌సీ, ఎంఆర్‌పీఎస్ అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న జంద్రాజుపల్లి ఆంజనేయులు

భూములకు శాశ్వత హక్కు


రచ్చ బండ వద్ద ప్రజలకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

వేటపాలెం: వైఎస్సార్ జగనన్న శాశ్వత భూ హక్కు, భూ రక్ష సర్వే ద్వారా రైతులకు తమ భూములపై వివాదాలు లేని శాశ్వత హక్కులు పొందుతారని గ్రామ ప్రత్యే అధికారి ఐ. కాశీవిశ్వనాథ్ తెలిపారు. మండల పరిధిలోని పాపాయిపాలెంలో జగనన్న శాశ్వత భూ హక్కు, భూ రక్షపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి మాట్లాడుతూ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో భూములను సర్వే చేస్తుందని తెలిపారు. ఈ సర్వే ద్వారా వివాదాలకు తావు లేకుండా పూర్తి హక్కులతో రక్షణ కల్పించి పట్టాదారు పాస్ పుస్తకాలు అందిస్తారని తెలిపారు. కార్యదర్శి సిబ్బంది పాల్గొన్నారు.

ఆడుదాం ఆంధ్రాను జయప్రదం చేయండి

బల్లికురవ: ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహించేందుకు గ్రామాల వారీగా ఆడుదాం ఆంధ్రా ప్రోగ్రాం ప్రవేశపెట్టిందని బల్లికురవ ఉన్నత పాఠశాల పీడీ బొప్పూడి శ్రీనివాసరావు అన్నారు. బుధవారం స్థానిక పరిషత్ కార్యాలయంలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంపై 20 సచివాలయాల్లోని వలంటీర్లకు శిక్షణ ఇచ్చారు. డిసెంబర్ 11 నుంచి 15 వరకు గ్రామ స్థాయి ఆ తదుపరి మండల స్థాయి, నియోజకవర్గ స్థాయి, జిల్లా స్థాయి, రాష్ట్ర సాయిలో పోటీలతో బహుమతులు అందిస్తారని పీడీ వివరించారు. ఈవోఆర్డీ డి. సుమతి, ఎంఈఓ కె. రమేష్‌బాబు పాల్గొని మాట్లాడారు.


ఆడుదాం ఆంధ్రాపై శిక్షణ ఇస్తున్న పీడీ

వలంటీర్లకు ముగిసిన శిక్షణ

పర్చూరు (చినగంజాం): ఆడుదాం- ఆంధ్రా కార్యక్రమంలో భాగంగా 20 సచివాలయ వలంటీర్‌లకు ఈ నెల 14,15 తేదీలలో ఎంపీడీఓ కార్యాలయంలో క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, షటిల్ వంటి ఆటలపై రెండు రోజుల శిక్షణ కార్యక్రమం నిర్వహించామని పర్చూరు ఎంఈఓ వెంకటరామయ్య బుధవారం తెలిపారు. డిసెంబర్ 15 నుంచి జనవరి 26 వరకు గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయిలో పోటీలు జరుగుతాయన్నారు. ఎంపీడీఓ వి. ప్రద్యుమ్నకుమార్, ఈఓపీఆర్డీ రామకృష్ణ, భాస్కరరెడ్డి, నారాయణ, ఎంఈఓ ఎంవీ సత్యనారాయణ, జిల్లా కోచ్ పాల్‌రాజు, పీఈటీ, పీడీ వీరాస్వామి, సోమయ్య, పొలస్, నరేష్, భాస్కరరెడ్డి పాల్గొన్నారు.

చీడపీడలు నివారించుకోండి

బల్లికురవ: ఖరీఫ్‌లో బోర్ల కింద సాగుచేసి వరి పంటకు చీడపీడలు ఆశించాయని మార్టూరు వ్యవసాయశాఖ సహాయ సంచాలకులు కేవీ శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం అంబడిపూడి, గుంటుపల్లి, ముక్తేశ్వరంలో వరి పొలాలను పరిశీలించారు. వ్యవసాయాధికారి ఎస్‌వీపీ కుమారి, రైతులు పాల్గొన్నారు.

ఘనంగా నగరోత్సవం

చినగంజాం: స్థానిక వాసవీ కన్యకాపరమేశ్వరీ మందిరంలో వేంచేసియున్న అయ్యప్పస్వామి 34 వ కర్పూర ఆరాధన నగరోత్సవం మంగళవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. అర్చకులు మాజేటి లక్ష్మీ ప్రసాద్ ఆధ్వర్యంలో సుప్రభాత సేవ, పంచామృతాభిషేకం నిర్వహించారు.

మధ్యాహ్న భోజనం తనిఖీ

చీరాల అర్బన్: మండలంలోని పలు పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలను బుధవారం స్టేట్ ఫుడ్ కమిషన్ సభ్యురాలు దేవి తనిఖీ చేశారు. చీరాల రూరల్ మండలంలోని ఈపూరుపాలెం జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలను పరిశీలించారు.

చీరాల ఒన్ టౌన్‌కి ట్రైనీ డీఎస్పీ

చీరాల: బాపట్ల జిల్లాకు కేటాయించిన 2022 బ్యాచ్ ట్రైనీ డీఎస్పీ దివ్యశ్రీ చీరాల ఒన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌కు కేటాయించారు. మూడు వారాల పాటు ఆమె ఒన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో శిక్షణ పొందనున్నారు. ఈమేరకు బుధవారం ఎస్పీ వకుల్ జిందాల్ ఉత్తర్వులు జారీ చేశారు.

మాదకద్రవ్యాలు ప్రమాదకరం

చీరాల అర్బన్: మాదక ద్రవ్యాలు ద్వారా నాడీ మండలం దెబ్బతింటుందని, అవయవాలన్నీ దెబ్బతింటాయని సరస్వతి నర్సింగ్ హోం అధినేత డాక్టర్ పోలవరపు వెంకటేశ్వరప్రసాద్ అన్నారు. బుధవారం జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా శాఖ గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శనను నిర్వహించారు. వ్యాసరచన పోటీలు నిర్వహించారు.గ్రంథపాలకురాలు డి.ధనమ్మ,ఉపాధ్యాయులు రాణి పాల్గొన్నారు.

వలపర్ల విద్యార్థినికి ద్వితీయ స్థానం

మార్టూరు: ఇటీవల విజయవాడలో నిర్వహించిన 67వ రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ అండర్ 14 బాలికల విభాగంలో వలపర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని పాలపర్తి నవ్య ద్వితీయ స్థానం కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా పాఠశాలలో బుధవారం సాయంత్రం నిర్వహించిన కార్యక్రమంలో నవ్యను హెచ్‌ఎం ఎం. నిర్మల, పీడీ రవి దేవరాజు, ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

అయ్యప్ప దేవస్థానంలో వైవీ పూజలు

మేదరమెట్ల: కొరిశపాడు మండలంలోని మేదరమెట్ల పాత గుంటూరు రోడ్డులో గల అయ్యప్ప దేవస్థానంలో ఏఎంసీ మాజీ చైర్మన్ వైవీ భద్రారెడ్డి బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణపతి మురగన్ అయ్యప్ప సేవాసమితి ఆధ్వర్యంలో గత పదిహేడు రోజులుగా అన్న దాన కార్యక్రమాన్ని అయ్యప్పలకు ఉచితంగా నిర్వహిస్తున్నారు. బుధవారం టీటీడీ మాజీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి, ఆయన సోదరులు భద్రారెడ్డి, హనుమారెడ్డి దాతలుగా వ్యవహరించారు.


ప్రత్యేక పూజలు చేస్తున్న వైవీ భద్రారెడ్డి

కృష్ణ చైతన్యను కలిసిన నూతన పాలకవర్గం

అద్దంకి రూరల్: అద్దంకి మార్కెట్ యార్డు కమిటీలో సభ్యులు బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్, నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్యనుకలిశారు.పాలక మండలి చైర్మన్ జజ్జర ఈశ్వరమ్మ ఆనందరావు, వైస్ చైర్మన్ మాకినేని శ్రీనివాసరావు, కమిటీ సభ్యులు కృష్ణ చైతన్యను సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.


కృష్ణ చైతన్యను సత్కరిస్తున్న పాలక మండలి సభ్యులు

పుస్తకాలతో విజ్ఞానం సొంతం

కారంచేడు: ప్రతి ఒక్కరూ మంచి పుస్తకాలు చదవడం వలన ఎంతో విజ్ఞానాన్ని సొంతం చేసుకోవచ్చని జెడ్పీటీసీ సభ్యురాలు యార్లగడ్డ రజనీ శ్రీనివాసరావు అన్నారు. బుధవారం కారంచేడు చెరువుకట్ట మీద ఉన్న గ్రంథాలయంలో వారోత్సవాలు నిర్వహించారు. గ్రంథపాలకులు నాగయ్య, ఉపాధ్యాయురాలు ఉషారాణి పాల్గొన్నారు.

విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలి

అద్దంకి రూరల్: విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని ఫుడ్ కార్పొరేషన్ మెంబర్ జి. దేవి అన్నారు. బుధవారం అద్దంకిలోని ఎస్సీ బాలుర వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని పరిశీలించారు. అనంతరం గురుకుల బాలికల పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలను తనిఖీ చేశారు.

తొలగింపులపై విచారణ

బల్లికురవ: ఎంతోకాలంగా గ్రామంలో లేని వారిని ఓటర్ల జాబితాల నుంచి తొలగించేందుకు అందిన అర్జీలపై బుధవారం కొప్పరపాలెం గ్రామంలో విచారణ చేపట్టినట్లు తహసీల్దార్ కె. రవిబాబు తెలిపారు. ఫారం 7కు సంబంధించి కొప్పరపాలెం గ్రామంలో 35 అర్జీలు అందజేయగా ఇప్పటికి రెండు సార్లు గ్రామంలో విచారణ చేపట్టామని ఈ రెండు సార్లు 13 మంది మాత్రమే విచారణకు హజరయ్యారని, 22 మంది హాజరు కాలేదని వివరించారు. నివేదికను ఉన్నత స్థాయి అధికారులకు అంజేస్తామని చెప్పారు. డీటీ కె. రవికుమార్, వీఆర్‌వో వాసు, బీఎల్‌వోలు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

పౌష్టికాహారం ఎంతో ముఖ్యం

చినగంజాం: పోషక విలువలతో కూడిన ఆహారాన్ని విద్యార్థులకు అందించడంలో ఉపాధ్యాయులు శ్రద్ధ చూపాలని ఎంపీడీఓ కె. స్వరూపరాణి అన్నారు. బుధవారం మున్నం వారిపాలెం ప్రాథమిక పాఠశాలను ఎంపీడీఓ ఆకస్మికంగా తనిఖీ చేశారు. హెచ్‌ఎం మల్లారెడ్డిని బుధవారం నిర్వహించి మెనూను గురించి అడిగి తెలుసుకున్నారు. ఈఓపీఆర్డీ ఎస్. వేణుగోపాలకృష్ణమూర్తి, కార్యదర్శి కె. సునీత, వెల్ఫేర్ అసిస్టెంట్ పవన్‌కుమార్, సీఆర్పీ సురేంద్ర, ఉపాధ్యాయులు పి. హిమవంతేశ్వరి, ఎస్. నాగమల్లేశ్వరరావు పాల్గొన్నారు.